ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము, కాకినాడ.

నెం.యమ్ కెటిజి/యల్ పిజి/5/2017-18, ది.29.05.2017.

## రీ-టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వారు కాకినాడ (హెచ్.పి.సి.యల్) మరియు రాజమండ్రి (బి.పి.సి.యల్) లలో నిర్వహించుచున్న గ్యాస్ ఏజన్సీలకు సంబంధించి కాకినాడ నందు డైరీ ఫారం రోడ్డు, సంజయ్‌నగర్ గోదాము నుండి కాకినాడ మునిసిపల్ కార్పొరేషను మరియు రూరల్ పరిధిలోను, రాజమండ్రి నందు బొమ్మూరులో గల గోదాము నుండి రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషను మరియు రూరల్ పరిధిలో గల వంట గ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ చేయుటకు 2017-18 సంవత్సరమునకు గాను సీలు వేసిన టెండర్లు కోరడమైనది. కాకినాడ మరియు రాజమండ్రి గోదాములకు విడివిడిగా టెండర్లు వేయవలెను.

టెండరు ఫారం పొందుటకు జిల్లా మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కాకినాడ వారి పేరిట రూ.3,000/-లు డిమాండు డ్రాఫ్టు/నగదు ద్వారా చెల్లించి **ది.30.05.2017** నుండి **05.06.2017** తేదీ మధ్యాహ్నం **గం.12-00**ల వరకు కార్యాలయము పనిచేయు వేళలలో పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారములు స్వీకరించు ఆఖరు తేదీ 05.06.2017 మధ్యాహ్నం గం.3-00 లు. పూర్తి చేసిన టెండరు ఫారములతో పాటుగా రూ.20,000/- డిమాండు డ్రాఫ్టు ధరావతు క్రింద జమ చేయవలెను. విజేత అయిన టెండరుదారు రూ.70,000/- సెక్యూరిటీ డిపాజిట్టు మరియు రూ.1,50,000/-ల విలువ గల బ్యాంకు గ్యారంటీ సమర్పించవలెను.

**ది.05.06.2017**న మధ్యాహ్నం **గం.4-00** లకు శ్రీ సంయుక్త కలక్టరు వారి సమక్షమున వారి కార్యాలయములో టెండర్లు తెరువబడును. అనివార్య కారణముల వలన ది.05.06.2017న టెండర్లు తెరువబడనిచో, మరుసటి పని దినమున పైన తెలిపిన సమయములో టెండర్లు తెరువబడును. మరియు మేనేజింగు డైరక్టరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, హైదరాబాదు వారి ఆమోదము తెలిపిన తదుపరి మాత్రమే కాంట్రాక్టరు నియామకము జరుగును.

సం/- ఎ. మల్లిఖార్జున,
సంయుక్త కలక్టరు
మరియు ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరక్టరు,
ఆం.ప్ర.రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ,
కాకినాడ.